# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
–జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:– 9705770909 సంప్రదించండి.



సంచిక : 18 | సంపుటి : 3 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | శుక్రవారం | 18-4 -2025 | వెల : .రూ. 5.00




# వక్ఫ్ చట్టానికి.. సుప్రీంలో బ్రేకులు

- వక్ఫ్ చట్టబద్ధతపై 'సుప్రీం' స్టేటస్ కో..!
- మే 5న మళ్లీ విచారణ..

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 17 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

వక్ఫ్ చట్టబద్ధతపై సుప్రీంకోర్టులో గురువారం మరోసారి విచారణ జరిగింది. ఈ సందర్భంగా వక్ఫ్‌పై సమాధానం ఇచ్చేందుకు కేంద్రం వారం రోజులు గడువు కోరగా.. సీజేఐ జస్టిస్ సంజీవ్ కన్నా, జస్టిస్ సంజయ్ కుమార్, జస్టిస్ కేవీ విశ్వనాథ్‌లతో కూడిన ధర్మాసనం అంగీకరించింది. తదుపరి విచారణ వరకు అప్పటి వరకు వక్ఫ్ ఆస్తులను డీనోటిఫై

-మిగతా 2 లో




## తెలంగాణ గ్రూప్-1 నియామకాలకు బ్రేక్

పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ఆదేశించిన హైకోర్ట్

**హైదరాబాద్,ఏప్రిల్ 17 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

తెలంగాణ ఏర్పాటు అనంతరం తొలిసారి జరిగిన గ్రూప్–1 నియామక ప్రక్రియకు బ్రేక్ పడింది. గ్రూప్–1 నియామక ప్రక్రియను ఆపాలని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. కోర్టులో విచారణ పూర్తి అయ్యే వరకు ఎంపిక అయిన అభ్యర్థులకు నియామక పత్రాలు ఇవ్వొద్దని ఆదేశించింది. అయితే.. అభ్యర్థుల సర్టిఫికేట్ల వెరికేషన్ మాత్రం కొనసాగించవచ్చని హైకోర్టు తెలిపింది. కాగా, గ్రూప్ 1

-మిగతా 2 లో



## రాజ్యాంగాధిపతినే నిర్దేశిస్తారా

రాష్ట్రపతిని సుప్రీం ఎలా ఆదేశిస్తుంది
గవర్నర్ల తీర్పుపై ఉపరాష్ట్రపతి ఆగ్రహం

**న్యూఢిల్లీ ఏప్రిల్ 17 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

: గవర్నర్లు పంపే బిల్లులపై రాష్ట్రపతి నిర్ణయం తీసుకోవడానికి గడువును నిర్ణయించిన సుప్రీంకోర్టు ఇటీవలి తీర్పును ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్ విమర్శించారు. అలాంటి ఆదేశం దేశ అత్యున్నత కార్యాలయం రాజ్యాంగ పాత్రను దెబ్బతీస్తుందని అన్నారు. న్యాయస్థానాలు రాష్ట్రపతికి ఆదేశాలు ఇచ్చే పరిస్థితి ఉండకూడదని స్పష్టం చేశారు. రాజ్యాంగం ఆర్టికల్ 145(3)

-మిగతా 2 లో



# తెలంగాణలో మారుబెనీ

రూ. 1,000 కోట్ల పెట్టుబడికి ఓకే




- జపాన్ పర్యటనలో తొలిరోజే కీలక ఒప్పందం
- వ్యాపార దిగ్గజం మారుబెనీ కంపెనీ ఆసక్తి
- ఫ్యూచర్ సిటీలో వేయికోట్ల పెట్టుబడికి అంగీకారం
- సీఎం రేవంత్‌తో కంపెనీ ప్రతినిధుల భేటీ

**హైదరాబాద్, ఏప్రిల్ 17 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

సీఎం రేవంత్ రెడ్డి బృందం జపాన్ పర్యటనలో తొలి రోజునే కీలకమైన పెట్టుబడుల ఒప్పందం కుదిరింది. జపాన్ కు చెందిన వ్యాపార దిగ్గజం మారుబెనీ కంపెనీ తెలంగాణలో పెట్టుబడులకు ముందుకొచ్చింది. హైదరాబాద్

-మిగతా 2 లో



## కాంగ్రెస్ నేతలతో బీజేపీ భయపడుతోంది

- అందుకే కాంగ్రెస్ అగ్రనేతలపై కేసులు
- 2029లో బీజేపీకి నూకలు చెల్లినట్లే
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

**హైదరాబాద్, ఏప్రిల్ 17 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

కాంగ్రెస్ నేతలను చూసి బిజెపి భయపడుతోందని.. అందుకే తప్పుడు కేసులు పెడుతున్నారని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ అగ్ర నేతలు రాహుల్, సోనియా గాంధీలపై ఈడీ నమోదు చేసిన చార్జ్‌షీట్ కు నిరసనగా

-మిగతా 2 లో



# ఆక్రమిత కాశ్మీర్ నుంచి ఖాళీ చేయండి

పాక్‌కు అల్టిమేటమ్ ఇచ్చిన భారత్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 17 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

కశ్మీర్ గురించి పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ చేసిన వ్యాఖ్యలపై భారత ప్రభుత్వం గట్టిగా జవాబు ఇచ్చింది. చట్టవిరుద్ధంగా ఆక్రమించిన కశ్మీం భూభాగాన్ని ఖాళీ చేయడమే కశ్మీర్ తో దాయాదికి ఉన్న సంబంధమని స్పష్టం చేసింది. ముందుగా ఆక్రమిత కాశ్మీర్‌ను కాళీ చేయాలని డిమాండ్ చేసింది. విదేశీ భూభాగం జీవనాడి ఎలా అవుతుందని, కశ్మీర్ భారత భూభాగం, అంతర్భాగమని

-మిగతా 2 లో

## రాహుల్‌కు ఇమేజీని తట్టుకోలేకే


# బీజేపీ కుట్రలు

- హైదరాబాద్ ఈడి కార్యాలయం ముందు కాంగ్రెస్ ధర్నా
- మోడీ తీరుపై మండిపడ్డ టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్
- బీజేపీ కుట్రల పార్టీ అన్న వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

**హైదరాబాద్,ఏప్రిల్ 17 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

నేషనల్ హెరాల్డ్ కేసులో ఏఐసీసీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ పేర్లను ఛార్జ్‌షీట్‌లో చేర్చడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు హైదరాబాద్‌లో ధర్నా చేపట్టారు. ఏఐసీసీ పిలుపు మేరకు బషీర్‌బాగ్‌లోని ఈడీ కార్యాలయం వద్ద ఆందోళనకు దిగారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్

-మిగతా 2 లో






## ఆయారామ్..గయారామ్ సంస్కృతి కాంగ్రెస్‌దే

ఇందిరాగాంధీ నుంచే ఫిరాయింపుల దుర్మార్గం
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్, ఏప్రిల్ 17 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

పార్టీ ఫిరాయింపులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. పార్టీ ఫిరాయింపుల సంస్కృతి తీసుకొచ్చిందే ఇందిరాగాంధీ అని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ...ఫిరాయింపుల ద్వారా అపహాస్యం చేశారని అన్నారు. ఈ దేశంలో ఆయా రామ్.. గయా రామ్ ఫిరాయింపుల సంస్కృతిని తీసుకువచ్చింది హర్యానాలో నాటి ఇందిరా గాంధీ. 2004లో కాంగ్రెస్ పార్టీతో కలిసి మేం పోటీ- చేశాం.

-మిగతా 2 లో

## జగన్ అక్రమాస్తుల కేసులో కీలక పరిణామం

దాల్మియా సిమెంట్ ఆస్తులను అటాచ్ చేసిన ఈడీ



**అమరావతి,**

జగన్ అక్రమాస్తుల కేసులో కీలకపరిణామం చోటుచేసుకుంది. దాల్మియా సిమెంట్స్ ఆస్తులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌అటాచ్ చేసింది. రూ.793 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేసినట్లు తెలిపింది. కడప జిల్లాలో 417 హెక్టార్ల

-మిగతా 2 లో

## గాంధీలది త్యాగాల కుటుంబం

- వారిపై ఛార్జిషీట్ దుర్మార్గం
- మండిపడ్డ మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్ ఏప్రిల్ 17 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

దేశాభివృద్ధి కోసమే త్యాగం చేసిన గాంధీ కుటుంబం నేడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతిలో కక్ష సాధింపులకు గురవుతోందని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. దేశం కోసం ప్రాణాలర్పించి, దేశంలో ప్రజాస్వామికంగా పరిపాలన



-మిగతా 2 లో

# తెలంగాణలో మారుబెనీ

(మొదటి తరువాయి)

ఫ్యూచర్ సిటీలో నెక్స్ట్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేసేందుకు మారుబేని కంపెనీ సంసిద్ధత తెలిపింది. టోక్యోలో ఆ కంపెనీ ప్రతినిధులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలుసుకున్నారు. ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలు, పెట్టుబడులపై చర్చించారు. దాదాపు రూ. 1,000 కోట్ల ప్రారంభ పెట్టుబడితో మారుబెనీ కంపెనీ ఈ ప్రాజెక్టును చేపట్టనుంది. దశల వారీగా ఫ్యూచర్ సిటీ-లో 600 ఎకరాల్లో ప్రపంచ స్థాయి, నెక్స్ట్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్క్ ను అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు తయారు చేసుకుంది. అందుకు సంబంధించిన లెటర్ ఆఫ్ ఇం-టె-ంట్ పై ముఖ్యమంత్రి సమక్షంలో ప్రభుత్వ అధికారులు, కంపెనీ ప్రతినిధులు సంతకాలు చేశారు. జపాన్ కంపెనీలతో పాటు- ఇతర మల్టీ నేషనల్ కంపెనీలు హైదరాబాద్‌లో తమ తయారీ ఎ÷-లాంట్లను ఏర్పాటు- చేసేందుకు వీలుగా ఈ ఇండస్ట్రియల్ పార్క్ అభివృద్ధి చేస్తారు. దీంతో దాదాపు రూ. 5,000 కోట్లకు పైగా పెట్టు-బడును ఆకర్షించే అంచనాలున్నాయి. మారుబేని ఇండస్ట్రియల్ పార్క్ ప్రధానంగా ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఫార్మా, ప్రెసిషన్ ఇంజనీరింగ్, ఏరోస్పేస్ , డిఫెన్స్ రంగాలపై దృష్టి పెడుతుంది. అధునాతన తయారీ రంగాల్లో విదేశీ పెట్టు-బడులను ఆకర్షించడంతో పాటు- నైపుణ్యం కలిగిన ఉపాధి అవకాశాలను సృష్టించాలనే తెలంగాణ లక్ష్యాలకు అనుగుణంగా ఈ ప్రాజెక్టు చేపడుతారు. చర్చల సందర్భంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్‌లో కొత్తగా అభివృద్ధి చేస్తున్న ఫ్యూచర్ సిటీ-కి మారుబేనికి స్వాగతం పలికారు. ఫ్యూచర్ సిటీ-లో అభివృద్ధి చేసే మొట్టమొదటి పార్కు ఇదేనని అన్నారు. దీంతో తెలంగాణలో దాదాపు 30 వేల ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగ అవకాశాలు అందుబాటు-లోకి వస్తాయని, జీవనోపాధి మెరుగుపడుతుందని అన్నారు. తెలంగాణలో వ్యాపారానికి అనువైన అవకాశాలున్నాయని మారుబేనికి ప్రభుత్వం తరఫున తగినంత మద్దతు ఉంటుందని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. దేశంలోనే మొట్టమొదటి నెట్ జీరో సిటీ-గా ఫ్యూచర్ సిటీ- అభివృద్ధి చెందుతుందని, అందులో మారుబేని పెట్టు-బడులకు ముందుకురావటం సంతోషంగా ఉందన్నారు. భారత దేశంతో జపాన్ కు ఏళ్లకేళ్లుగా ఉన్న స్నేహ సంబంధాల దృష్ట్యా పెట్టుబడిదారులు తెలంగాణను తమ స్వస్థలంగానే భావిస్తారని ముఖ్యమంత్రి మాటిచ్చారు. తెలంగాణ, హైదరాబాద్ ను అభివృద్ధి చేసేందుకు ముఖమంత్రి రేవంత్ రెడ్డి ఎంచుకున్న దార్శనికతకు మారుబేని నెక్స్ట్ జనరేషన్ బిజినెస్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ దై సకాకురా అభినందించారు. తెలంగాణలో పెట్టు-బడులకు ఆసక్తి ప్రదర్శించారు. అక్కడున్న అవకాశాలను వినియోగించుకునేందుకు ముందువరుసలో ఉంటామని అన్నారు. మారుబేని కంపెనీ ప్రపంచవ్యాప్తంగా 65 దేశాలలో 410 కి పైగా గ్రూప్ కంపెనీల ద్వారా వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ఆహారం, వ్యవసాయ ఉత్పత్తులు, లోహాలు, గనులు, ఇంధనం, విద్యుత్తు, కెమికల్స్, మౌలిక సదుపాయాలు, ఫైనాన్స్ లీజింగ్, రియల్ ఎస్టేట్, ఏరోస్పేస్ , మొబిలిటీ- రంగాలలో ఈ కంపెనీ అగ్రగామిగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 50,000 మందికి పైగా ఉద్యోగులను నియమించింది.

# ఆక్రమిత కాశ్మీర్ నుంచి ఖాళీ చేయండి

(మొదటి తరువాయి)

తేల్చిచెప్పింది. ఈ మేరకు భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మీడియాతో మాట్లాడారు పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ఆ దేశ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ మాట్లాడుతూ.. కశ్మీర్ విషయంలో మా వైఖరి సరైనది. ఆ ప్రాంతం మా జీవనాడి. దానిని మేం మర్చిపోలేమని వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలోనే భారత్ స్పందన వచ్చింది. ఈ అంశంలో మనదేశం ఎప్పటికప్పుడు తన వైఖరిని బలంగా వినిస్తోంది. కఆక్రమిత కాశ్మీర్ నుంచి పాక్ వెళ్లిపోవడమే ఇప్పుడున్న ప్రధాన డిమాండ్ అన్నారు. పాక్ ఆక్రమిత కశ్మీర్ లేకుండా జమ్మూకశ్మీర్ అసంపూర్ణమని గతంలో కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. పొరుగుదేశం అక్కడ ఉగ్రవాద శిక్షణ శిబిరాలు నడిపిస్తోందని ఆరోపించారు. పాకిస్థాన్‌కు పీవోకే విదేశీ భూభాగం అవుతుందే తప్ప మరొకటి కాదని అన్నారు. అందుకే ఆ ప్రాంతంలో ఉగ్రవాద వ్యాపారాన్ని సాగిస్తోందన్నారు. ఇటీవల ఐరాస వేదికగా భారత్ ఇదే విషయాన్ని స్పష్టం చేసింది. ఐక్యరాజ్యసమితిలో శాంతి పరిరక్షణ సంస్కరణలపై జరుగుతున్న చర్చల్లో జమ్మూకశ్మీర్‌పై అనవసర ప్రస్తావన తీసుకొచ్చిన దాయాదికి న్యూఢిల్లీ గట్టిగా చురకలంటించింది. భారత కేంద్రపాలిత ప్రాంతమైన కశ్మీర్‌పై పాకిస్థాన్ ప్రతినిధి మరోసారి అనవసర వ్యాఖ్యలు చేశారు. ఇలా పదేపదే ఈ అంశాన్ని లేవనెత్తడం వల్ల వారు చేసే చట్టవిరుద్ధ వాదనలు నిజమైపోవు. ఇలాంటి ప్రయత్నాలతో వారు ప్రోత్సహిస్తున్న సీమాంతర ఉగ్రవాదాన్ని సమర్థించుకోలేరు. జమ్మూకశ్మీర్ ఇప్పటికీ, ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగమే. ఈ ప్రాంతంలోని కొంత భూభాగం ఇప్పటికీ పాక్ ఆక్రమణలోనే ఉంది. దాన్ని ఖాళీ చేయాల్సిందేనని ఐరాసలోని భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీశ్ హితవు పలికారు. ప్రపంచ ఉగ్రవాద కేంద్రంగా పాకిస్థాన్ గడించిన ఖ్యాతి.. ఆ దేశం ఎంత ప్రయత్నించినా పోదు. ఉగ్రదాడులకు పాల్పడినవారిని ఆ దేశం ఇప్పటికీ కాపాడుతోంది. ముంబయి ఉగ్రదాడుల కుట్రదారు తహవ్వుర్ రాణా అప్పగింత ఆ విషయాన్ని పాక్‌కు గుర్తుచేస్తుందని అని జైస్వాల్ అన్నారు.

# కాంగ్రెస్ నేతలతో బీజేపీ భయపడుతోంది

(మొదటి తరువాయి)

హైదరాబాద్ లోని ఈడీ ఆఫీసు ముందు చేపట్టిన ధర్నాలో డిప్యూటీ సిఎం పాల్గొని మాట్లాడారు. సోనియా, రాహుల్ కేసులకు భయపడరని చెప్పారు. బ్రిటిష్ వారికే ఆ కుటుంబం భయపడలేదని.. మోడీకి రాహుల్ గాంధీ భయపడతారా..? అని అన్నారు. దేశం కోసం త్యాగం చేసిన వారి రక్తం రాహుల్ గాంధీలో పారుతుందన్నారు. కేసులు పెడతా.. జైల్లో పెడతా అంటే స్వాతంత్య్ర ఉద్యమంలో నెహ్రూ తలొగ్గలేదని చెప్పారు. కుట్రలో భాగంగానే రాహుల్, సోనియా గాంధీలపై కేసు పెట్టారన్నారు. సంస్థను కాపాడేందుకు ప్రయత్నిస్తే కేసులు పెట్టి విచారణకు పిలుస్తారా అని ప్రశ్నించారు. కేంద్రం తీరును ప్రతి ఒక్కరూ ఎండగట్టాలన్నారు. తప్పుడు కేసులు పెట్టే వ్యవస్థ మారాలన్నారు. కార్పొరేట్ సంస్థలపై బీజేపీ ఆధారపడుతోందని భట్టి ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోడీకి రాహుల్ గాంధీని రాజకీయంగా ఎదుర్కొనే ధైర్యం లేకే కేంద్ర దర్యాప్తు సంస్థలతో తప్పుడు కేసులు పెట్టిస్తున్నారని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ విమర్శించారు. బ్రిటీష్ వలస పాలకులకే వెనకడుగు వేయని కాంగ్రెస్ నాయకులు, మోడీకి భయపడతారని భావించడం బీజేపీ నేతల అహంకారానికి నిదర్శనమని పేర్కొన్నారు. తమ నేతలపై కుట్రలు పన్నుతున్న మోడీ, అమిత్ షాలపై ఆయన పెద్ద కేడీలు అంటూ తీవ్ర విమర్శలు చేశారు.నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలను ఈడీ ఛార్జ్‌షీట్‌లో చేర్చడాన్ని తీవ్రంగా ఖండిస్తూ టీ-పీసీసీ నేతృత్వంలో హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ కార్యకర్తలు పెద్దఎత్తున నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు, మాజీ ఎంపీలు, పార్టీ ముఖ్య నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మాట్లాడుతూ, దేశ స్వాతంత్య్ర ఉద్యమంలో పోరాడిన కుటుంబాన్ని ఈ రోజు కక్షపూరితంగా టార్గెట్ చేయడాన్ని అడ్డగొట్టాలని, ప్రజలు దీనిపై స్పందించాలని దయాకర్ పేర్కొన్నారు. రాహుల్ గాంధీ, సోనియా గాంధీలకు సొంత ఇల్లు లేకపోయినా, దేశాన్ని త్యాగాలు చేస్తూ సేవ చేస్తున్నారు. అలాంటి వారి పై కుట్రలు చేస్తే, దేశవ్యాప్తంగా కాంగ్రెస్ వాదులు ఒక్కటవుతారని హెచ్చరించారు. 2029లో బీజేపీ ప్రభుత్వాన్ని కేంద్రంలో నుంచి గద్దె దించి తిప్పికొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీపై జరుగుతున్న కుట్ర దేశ ప్రధాన ప్రతిపక్ష నాయకుడిని రాజకీయంగా తొలగించాలన్న కుట్ర అని అభిప్రాయపడ్డారు. దేశంలో బీజేపీ విద్వేషాలను వ్యాపింపజేస్తుంటే, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ప్రేమను పంచుతున్నాడని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టే బాధ్యత కాంగ్రెస్ పార్టీదేనని, అక్రమాలపై ప్రశ్నించే వారిని ఈడీ, ఐటీ- దాడులతో బెదిరించేందుకు ప్రయత్నిస్తున్న మోడీ ప్రభుత్వాన్ని ప్రజలే సరైన గుణపాఠం చెబుతారని దయాకర్ హెచ్చరించారు.

# రాహుల్‌కు ఇమేజీని తట్టుకోలేకే బీజేపీ కుట్రలు

(మొదటి తరువాయి)

నేతృత్వంలో నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం, ఈడీ వైఖరికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దేశ వ్యాప్తంగా బీజేపీ ఫాసిస్టు పాలన చేస్తోందని టీ-పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఈ సందర్భంగా ఆరోపించారు. రాహుల్ గాంధీకి పెరుగుతున్న ఇమేజ్ ఓర్వలేక మోదీ సర్కార్ అక్రమ కేసుల కుట్రలకు తెరలేపిందని విమర్శించారు. తెలంగాణ ప్రజలకు నిజాలు తెలియాలని ధర్నా చేస్తున్నామని అన్నారు. హైదరాబాద్‌లోని ఈడీ ఆఫీసు ఎదుట ఇటీ- కాంగ్రెస్ ఆధ్వర్యంలో అందుకే ధర్నా చేశామని అన్నారు. ఈ ధర్నాలో మహేష్ కుమార్ గౌడ్ పాల్గొని మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ పేపర్ అయిన నేషనల్ హెరాల్డ్ పేపరుకి రూ.90 కోట్లు రుణం ఇస్తే మనీలాండరింగ్ జరిగినట్లు ఎలా అవుతుందని ప్రశ్నించారు. రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై అక్రమ కేసులు పెట్టారని ఆరోపించారు. మనీలాండరింగ్ కేసు కక్ష్య సాధింపు చర్యలేనని చెప్పారు. నేషనల్ హెరాల్డ్ పత్రికకు సంబంధించి ఎలాంటి లావాదేవీలు జరగలేదని స్పష్టం చేశారు. మోదీ హవా తగ్గుతున్న క్రమంలో రాహుల్ గాంధీ ఇమేజ్‌ను బద్నాం చేసేందుకు అక్రమ కేసులు పెట్టారని ఆరోపించారు. గాంధీ కుటు-ంబం ఏనాడూ కేసులకు భయపడింది లేదని అన్నారు. స్వాతంత్య్ర ఉద్యమంలో పాల్గొన్నవారు బీజేపీ పార్టీలో ఒక్కరూ లేరని చెప్పారు. మోదీకి కనువిప్పు కలిగేలా దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ధర్నా చేస్తున్నారని తెలిపారు. రాహుల్ గాంధీ ఒక ఫైటర్ అని అభివర్ణించారు. దేశ ప్రజా గొంతుక రాహుల్ గాంధీ అని కొనియాడారు. రాహుల్ సంకల్పం ముందు ఈ కుట్రలు, అక్రమ కేసులు బలాదూర్ అని చెప్పారు. కుల గణనతో రాహుల్ గాంధీ మోదీకి రాజకీయ మరణ శాసనం రాశారని ఆరోపించారు. బీహార్ ఎన్నికల్లో ఓటమి భయంతోనే రాహుల్ గాంధీ , సోనియా గాంధీపై అక్రమ కేసులు పెట్టారని ఆరోపించారు. ఎన్నికలు రాగానే ప్రతి పక్షాలపై ప్రభుత్వ దర్యాప్తు సంస్థలను వాడడం మోదీ - అమిత్ షాకి అలవాటుగా మారిందని విమర్శలు చేశారు. గుజరాత్‌లో ఏఐసీసీ సమావేశాలతో బీజేపీ నేతల్లో వణుకు మొదలైందని అన్నారు. దేశం కోసం గాంధీ కుటుంబం చేసిన త్యాగాలు అసమనమైనవని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ఇదిలావుంటే సంగారెడ్డి పోస్టాఫీస్ వద్ద టీ-పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తదితరులు ధర్నా చేశారు. నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా, రాహుల్ గాంధీ పేర్లను ఈడీ ఛార్జ్ షీటులో చేర్చడాన్ని వ్యతిరేకిస్తూ ఆందోళన చేపట్టారు. ఈ ధర్నాలో సంగారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మీడియాతో మాట్లాడారు. రాహుల్ గాంధీది క్షమించే గుణం.. మోదీ, అమిత్ షాలది కుట్ర గుణమని ఆరోపించారు.

## వక్ఫ్ చట్టానికి.. సుప్రీంలో బ్రేకులు

(మొదటి తరువాయి)

చేయబోమని కేంద్రం తెలిపింది. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు కేసు విచారణను మే 5వ తేదీకి వాయిదా వేసింది. వక్ఫ్ కౌన్సిల్‌లో ముస్లిమేతరులను సభ్యులుగా నియమించొద్దని సర్వోన్నత న్యాయస్థానం కేంద్రానికి సూచించింది. సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కేంద్రం తరఫున వాదనలు వినిపించారు.ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీగా ఉందన్నారు. గ్రామాలకు గ్రామాలను వక్ఫ్ ఆస్తులుగా, వ్యక్తిగత ఆస్తులను తీసుకున్నారన్నారు. ఇది ప్రజలపై ప్రభావం చూపుతుందని తెలిపారు. మధ్యంతర ఉత్తర్వులపై స్టే విధించాలన్న అభిప్రాయంపై ఆయన స్పందిస్తూ.. చట్టంపై స్టే విధించడం కఠినమైన నిర్ణయమవుతుందని అభిప్రాయపడ్డారు. కోర్టు ఎదుట కొన్ని పత్రాలతో ప్రాథమిక సమాధానం దాఖలు చేసేందుకు వారం రోజులు సమయం కావాలని కోరారు. అప్పటి వరకు బోర్డు, కౌన్సిల్ నియామకం ఉండదని సొలిసిటర్ జనరల్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా స్పందిస్తూ తాము పరిస్థితి మారిపోవాలని కోరుకోవడం లేదని.. ఐదేళ్ల వరకు ప్రొవిజెన్స్ ఉన్నాయని తమకు తెలుసునన్నారు. వాటిని తాము స్టే చేయబోవడం లేదన్నారు. మళ్లీ సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా స్పందిస్తూ తమ వాదనలు వినాలని సీజేఐని కోరారు. వారం రోజుల్లో ఎలాంటి మార్పు ఉండదని.. తాము ఎలాంటి నాయమకాలు చేపట్టబోమన్నారు. అప్పటి వరకు యథాతథ స్థితి కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ అంశంపై పిటిషన్లు దాఖలు కాగా.. అన్నింటిని పరిగణలోకి తీసుకోవడం అసాధ్యమని ధర్మాసనం పేర్కొంది. ఎవరెవరు వాదనలు వినిపించాలో.. న్యాయవాదులు తమలో తాము నిర్ణయించుకోవాలని.. తాము కేవలం ఐదు పిటిషన్లను మాత్రమే విచారిస్తామని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది.

## తెలంగాణ గ్రూప్-1 నియామకాలకు బ్రేక్

(మొదటి తరువాయి)

పరీక్షల్లో అవకతవకలు జరిగినట్లు- తెలంగాణ హైకోర్టులో దాదాపు 20 పిటిషన్లు దాఖలు అయ్యాయి. ఈ పిటిషన్లపై గురువారం హైకోర్టు విచారణ చేపట్టింది. కేసు విచారణ పూర్తి అయ్యే వరకు ఎంపి-కై-న అభ్యర్థులకు నియామక పత్రాలు ఇవ్వొద్దని టీ-జీపీఎస్సీని ఆదేశించింది. దీంతో గ్రూప్ 1కు ఎంపికైన అభ్యర్థుల్లో ఆందోళన నెలకొంది. ఇదిలావుంటే గ్రూప్ పరీక్షల్లో అవకతవకలు జరిగాయని బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశికం రెడ్డి ఆరోపించారు. దీనిపై సిబిఐ విచారణ జరగాలని డిమాండ్ చేశారు. ఒకే సెంటర్‌లో పరీక్షలు రాసిన వారంతా పాస్ కావడం, సెలెక్ట్ కావడంపై ఆయన అనుమానాలు వ్యక్తం చేశారు.

## రాజ్యాంగాధిపతినే నిర్దేశిస్తారా

(మొదటి తరువాయి)

కింద చట్టాన్ని అర్థం చేసుకునే అధికారాన్ని న్యాయవ్యవస్థకు ఇస్తుందని, కానీ కోర్టులు రాష్ట్రపతికి ఆదేశాలు జారీ చేయడానికి అధికారం ఇవ్వలేదని ఆయన అన్నారు. రాజ్యాంగం ప్రకారం మీకు ఉన్న ఏకైక హక్కు ఆర్టికల్ 145(3) కింద రాజ్యాంగాన్ని అర్థం చేసుకోవడం. అక్కడ ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది న్యాయమూర్తులు ఉండాలని ఉపాధ్యక్షుడు అన్నారు. కాగా.. రాష్ట్ర గవర్నర్లు పంపే బిల్లులపై రాష్ట్రపతికి నిర్దిష్ట -టైమ్‌లైన్ విధిస్తూ సుప్రీంకోర్టు సంచలన తీర్పునిచ్చింది. గవర్నర్లు పంపే బిల్లులపై రాష్ట్రపతి 3 నెలల్లోగా నిర్ణయం తీసుకోవాల్సిందేనని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. తమిళనాడుకు అసెంబ్లీ ఆమోదించిన 10 బిల్లులను రాష్ట్ర గవర్నర్ ఆర్ఎన్ రవి ఆపి ఉంచడంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇది రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ ఆ బిల్లులకు క్లియరెన్స్ ఇచ్చింది. ఏదైనా బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం నిలిపి ఉంచాల్సి వస్తే గవర్నర్ తీసుకోవాల్సిన అత్యధిక గడువు నెలరోజులు మాత్రమేనని తీర్పు ఇచ్చింది. ఈ అంశంపై తాజాగా ఉప రాష్ట్రపతి వ్యాఖ్యానించారు.

## ఆయారామ్..గయారామ్ సంస్కృతి కాంగ్రెస్‌దే

(మొదటి తరువాయి)

26 మంది ఎమ్మెల్యేలు మా పార్టీ తరఫున గెలిస్తే అందులో పది మందిని కాంగ్రెస్ పార్టీ గుంజుకుంది. తెలంగాణలో పార్టీ ఫిరాయింపుల సంస్కృతికి బీజం వేసింది కాంగ్రెస్. మొన్నటికి మొన్న మా ఎమ్మెల్యేలను కూడా కాంగ్రెస్ గుంజుకుంది అని కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎవరూ పడగొట్టాల్సిన అవసరం లేదు. ప్రజల్లోనే తిరుగుబాటు వచ్చి కూలిపోతుంది. రేవంత్ రెడ్డి చేస్తున్న లుచ్చా పనులకు ప్రజలే బుద్ధి చెప్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు సంవత్సరాలు అధికారంలో ఉండాలి. రేవంత్ రెడ్డినే ముఖ్యమంత్రిగా ఉండాలి. అలా అయితే మరో 20 ఏళ్ల వరకు ఎవరు కాంగ్రెస్‌కు ఓటు వేయరు. ఈ దిక్కుమాలిన ప్రభుత్వాన్ని కూలగొట్టే ఆలోచన ఎజెండా మాకు లేదు. అవసరమైతే ఈ ప్రభుత్వాన్ని ప్రజలే రోడ్డుపై నిలదీస్తారు.. ఇంతకంటే పెద్ద పెద్ద నియంతల్ని ప్రజలు మట్టిలో కలిపారు అని కేటీఆర్ పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ఓ పిరికి సన్నాసి. దర్శనం వెంకటయ్య అనే ఒక దళిత వృద్ధున్ని తీసుకుపోయి జైల్లో పెట్టించాడు. సోషల్ మీడియా కంటే ఎక్కువగా క్షేత్రస్థాయిలోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం మీద వ్యతిరేకత ఉంది. ప్రజలు విమర్శిస్తే ఫీడ్ బ్యాక్ లాగా తీసుకోవాలి. అదే ప్రజాస్వామిక స్ఫూర్తి అని కేటీఆర్ పేర్కొన్నారు.

## జగన్ అక్రమాస్తుల కేసులో కీలక పరిణామం

(మొదటి తరువాయి)


సున్నపురాయి గనులను అప్పటి వైఎస్ఆర్ ప్రభుత్వం దాల్మియా సిమెంట్స్‌కు లీజుకిచ్చింది. ఇందులో అక్రమాలు చోటు చేసుకున్నాయని సీబీఐ గతంలోనే ఆరోపించింది. జగన్‌తో కలిసి దాల్మియా సిమెంట్స్ అక్రమంగా సున్నపురాయి గనుల లీజులు పొందినట్లు సీబీఐ 2013లో ఛార్జిషీట్ దాఖలు చేసింది. తద్వారా జగన్ సుమారు రూ.150 కోట్ల మేర అక్రమంగా లబ్ధి పొందినట్లు అందులో పేర్కొంది. రఘురామ్ సిమెంట్స్‌లో రూ.95 కోట్ల విలువైన షేర్లు, రూ.55 కోట్లు- హవాలా రూపంలో దాల్మియా సిమెంట్స్ ఇచ్చినట్లు- అభియోగం మోపింది. సీబీఐ ఛార్జ్ షీట్ ఆధారంగా మనీలాండరింగ్ కోణంలో ఈడీ దర్యాప్తు చేపట్టింది. తాజాగా రూ.793 కోట్ల విలువైన అస్తులను అటాచ్ చేసింది.

## గాంధీలది త్యాగాల కుటుంబం

(మొదటి తరువాయి)

కొనసాగించిన కాంగ్రెస్ నాయకత్వం అవినీతికి పాల్పడదలుచుకుంటే వారి చేతిలో ఉన్న అధికారంతో గాంధీ కుటుంబం ఎక్కడో ఉండేదని అన్నారు. హైదరాబాద్ ఇడి కార్యాలయంముందు ధర్నాలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. రాజకీయంగా కాంగ్రెస్‌ను ఎదుర్కోలేక ఇలాంటి చర్యలకు నరేంద్రమోదీ పాల్పడుతున్నారని విమర్శించారు. తమ పార్టీ అగ్రనేతలు అడిగిన ప్రశ్నలకు మోదీ జవాబు చెప్పలేక కాంగ్రెస్ నాయకత్వాన్ని బలహీనపరచాలనే కుట్రతో ఇలాంటి వేధింపులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. సీబీఐ, ఈడీల మీద ఆధారపడే మోదీ ప్రభుత్వాన్ని నడుపుతున్నారని ఆరోపించారు. మిత్రపక్షాలకు సంబంధించిన నేతలు ఎంత అవినీతి చేసిన మాట్లాడకుండా, రాజకీయంగా ప్రత్యర్థులను కక్ష సాధింపు చేసే ధోరణి మంచిది కాదని హితవు పలికారు.

### తెలుగు పంచాంగం 18/4/2025,శుక్రవారం



సూర్యోదయం - సూర్యాస్తమయం
సూర్యోదయం: ఉదయం 6:01
సూర్యాస్తమయం: సాయంత్రం 6:29
తిథి
పంచమి: ఏప్రిల్ 17 మ. 3:23 నుండి ఏప్రిల్ 18 సా. 5:07 వరకు
షష్ఠి: ఏప్రిల్ 18 సా. 5:07 నుండి ఏప్రిల్ 19 సా. 6:22 వరకు
నక్షత్రం
జ్యేష్ఠ: ఏప్రిల్ 17 ఉ. 5:55 నుండి ఏప్రిల్ 18 ఉ. 8:21 వరకు
మూల: ఏప్రిల్ 18 ఉ. 8:21 నుండి ఏప్రిల్ 19 ఉ. 10:21 వరకు ?
అశుభ సమయాలు (దోషకాలాలు)
రాహుకాలం: ఉ. 10:42 - మ. 12:15
యమగండం: మ. 3:22 - సా. 4:55
దుర్ముహూర్తం: ఉ. 8:31 - 9:21, మ. 12:40 - 1:30
వర్జ్యం: ఉ. 8:37 - 10:21 ? ?
శుభ సమయాలు (శుభ ముహూర్తాలు)
అభిజిత్ ముహూర్తం: మ. 11:50 - 12:40
అమృతకాలం: రా. 3:30 - 5:14
బ్రహ్మ ముహూర్తం: ఉ. 4:24 - 5:12 ?
చంద్రోదయం - చంద్రాస్తమయం
చంద్రోదయం: రా. 11:15
చంద్రాస్తమయం: రేపు ఉ. 10:20

# తహసీల్దార్ కార్యాలయంలో రాజ్యమేలుతున్న అవినీతి

## - పైసలిస్తేనే పనులు





**మోటకొండూరు,ఏప్రిల్ 17 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
జిల్లా పరిధిలోని మోటకొండూరు తహశీల్దార్ కార్యాలయంలో అవినీతి రాజ్యమేలుతుంది పైసలు చేతిలో పడందే పనులు కావని,రోజు రోజుకి ప్రజలను పీడించే అధికారులు ఎక్కువవుతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అవినీతికి కేరాఫ్ అడ్రస్ గా తహసీల్దార్ కార్యాలయం మారిందని రైతులు ఆరోపిస్తున్నారు.దళారులు పైరవీకారులు లేనిదే కార్యాలయంలో పనులు జరగవని కచ్చితంగా దళారితో వెళితే మాత్రమే పనులు జరుగుతాయని ప్రజలు ఆరోపిస్తున్నారు.ధరణి వచ్చిన తర్వాత దళారులు ఎక్కువయ్యారు.ప్రతి పనికి ఓ రేటు ఫిక్స్ చేసి ప్రజలను నానా ఇబ్బందులు పెడుతున్నారు. ఏ పని కావాలన్నా పైరవీకారులు చెప్పాలి.అధికారులకు ముడుపులు అందజేస్తే ఏ పని అయినా సాధ్యం అనే సలహాలు పనులు జరుగుతున్నాయి.పైసా లేనిదే పని కాదు చిన్న స్థాయి ఉద్యోగి నుంచి అధికారికి ముడుపులు చెల్లించాల్సిందే. రెవెన్యూ కార్యాలయం లో ఎవరికీ ఒక్క పైసా కూడా లంచం ఇవ్వొద్దని ఉన్నతాధికారులు చెబుతున్నా మండల తహశీల్దార్ కార్యాలయంలో అధికారుల పని తీరు మాత్రం మారటం లేదు ఫలానా ధ్రువ పత్రాలను పలానా గడువు లోగా ఇవ్వాలని ప్రభుత్వం నిర్దేశించిది. కానీ అధికారులు మాత్రం డబ్బు కోసం ఉద్దేశపూర్వకంగానే కాలయాపన చేస్తున్నారు. ఆన్లైన్ లో అర్జీ చేసుకున్న తర్వాత ధ్రువ పత్రాల కోసం నెలల తరబడి తహశీల్దార్ కార్యాలయం చుట్టు ప్రదక్షిణలు చేయడమే జరుగుతుంది. రైతులు భూమి గురించి అర్జీ చెసుకున్నాక రిజిస్ట్రేషన్ చేయవలసింది పోయి వివిధ రకాల కారణలు చెబుతూ పట్టాలు చేయడం లేదు.అధికారుల నిర్లక్ష్యం వలన కొంతమంది వ్యవసాయ భూములను ప్రభుత్వ భూమి లాగా నమోదు చేశారు.రైతులు తహశీల్దార్ కి ఆ భూముల ను ఆన్లైన్లో మార్పిడి చేయాలని అర్జీ పెట్టుకున్న మూడు నాలుగు నెలలు అయినా చేయడం లేదు డబ్బులు ఇస్తేనే రైతుల పేరు మీద మార్పిడి చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. లంచం ఇచ్చిన అర్జీదారుని సమస్యను పరిష్కరించడం లేదు.

# రాజకీయ కక్షతోనే సోనియా, రాహుల్ పై కేసులు

**-రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులుచిన్నారెడ్డి**

**వనపర్తి,ఏప్రిల్ 17 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
దేశంలో కాంగ్రెస్ పార్టీకి, సోనియా గాంధీకి, రాహుల్ గాంధీకి పెరుగుతున్న ప్రజాదరణను చూసి ఓర్వలేకనే భారతీయ జనతా పార్టీ , నరేంద్ర మోడీ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని రాష్ట్ర ప్రణాళిక మండలి ఉపాధ్యక్షులు డాక్టర్ జి చిన్నారెడ్డి అన్నారు. గురువారం ఆయన జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోనియాగాంధీ, రాహుల్ గాంధీ లపై మోడీ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసు హెరాల్డ్ మనీలాండరింగ్ కేసు పెట్టడాన్ని నిరసిస్తూ జిల్లా కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ దగ్గర జరిగిన ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై డాక్టర్ చిన్నారెడ్డి మాట్లాడారు . సంవత్సరాల క్రితం నాటి కేసు అని, ఒక్క పైసా కూడా మార్పిడి జరగలేదని, బిజెపి ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీని లక్ష్యంగా చేసుకొని రాహుల్ గాంధీకి దేశంలో పెరుగుతున్న ప్రజాదారణను చూసి ఓర్వలేఖనే ప్రతీకార చర్యలకు దిగుతూ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ ద్వారా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రతీకార చర్యలకు ప్రేరేపించారని ఇది కచ్చితంగా రాజకీయ



ప్రతీకార చర్య అని ఆయన విమర్శించారు. న్యాయ వ్యవస్థ పై తమకు పూర్తిగా నమ్మకం ఉందని ఈ కేసులో చాలా ఏళ్లుగా రుజువులు లేకుండానే లాగా దుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఖచ్చితమైన ఆధారాలను సమర్పించకుండా విఫలమైందని, అయినప్పటికిని మా నాయకుల మీద లక్ష్యంగా చేసుకొని కేసులు వేస్తుంది అన్నారు. కాంగ్రెస్ పార్టీ చట్టపరంగా, రాజకీయంగా కేసుపై పోరాడుతుందని స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం చేస్తున్న వైఫల్యాలను కాంగ్రెస్ పార్టీ ఎండగట్టడంతో మోడీ ఆగ్రహం చెంది కాంగ్రెస్ పార్టీ నాయకులపై కేసులు వేస్తున్నారని అన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన కుటుంబాన్ని రాజకీయంగా ఎదుర్కొనలేక కేసుల ద్వారా భయపెట్టాలని చూస్తుందని అయినా భయపడమని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు వేముల శ్రీనివాసరెడ్డి, ఓబీసీ జిల్లా అధ్యక్షులు కోట్ల రవి, వనపర్తి పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాముల యాదవ్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి రాగి వేణు, శ్రీనివాసులు, మండల పార్టీ అధ్యక్షులు నారాయణ, పెద్దమందడి మండల పార్టీ అధ్యక్షులు పెంటన్న యాదవ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆవుల చంద్రశేఖర్, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, న్యాయవాది ఎండి నిరంజన్ బాబా, రవీందర్ రెడ్డి, చీర్ల జనార్దన్, సమద్, అబ్దుల్లా, జానకిరాములు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కొత్తగా భూమి హక్కుల రికార్డు కోసమే భూభారతి

**- రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి**
**- షాద్ నగర్ మున్సిపాలిటీ సమావేశ మందిరంలో అవగాహన సదస్సు**




**షాద్ నగర్, ఏప్రిల్ 17(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ధరణి స్థానంలో కొత్త భూమి హక్కుల రికార్డు - భూ భారతి ప్రభుత్వం ప్రవేశపెట్టినట్లు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి వెల్లడించారు. గురువారం షాద్నగర్ మున్సిపాలిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన భూభారతి అవగాహన సదస్సులో మాట్లాడారు. హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం ఉంటుందని, రిజిస్టేషన్, మ్యుటేషన్ చెయ్యడానికి ముందు భూముల సర్వే జరుగుతుందని వెల్లడిం పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం, వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్ చేసే ముందు నిర్ణీత కాలంలో విచారణ జరుగుతుందని వెల్లడించారు. పాసుపుస్తకాలలో భూమి పటం, భూ సమస్యల పరిస్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉంటుందని వివరించారు, భూధార్ కార్డుల జారీ, ఇంటి స్థలాలకు, ఆబాది, వ్యవసాయేతర భూములకు హక్కుల రికార్డు చేయనున్నట్లు తెలిపారు. ఎండోమెంట్, వక్ఫ్, భూదాన్, అసైన్డ్ భూములకు ఇతరులు పట్టాలు పొందితే రద్దు చేసే అధికారం.. ఉన్నట్లు పేర్కొన్నారు. ఇంకా ఇతర అధికారాలను కీలక అంశాలను కలెక్టర్ వివరించారు.

# అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్షం




**దేవరకొండ, ఏప్రిల్ 17(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఆహారంలో పోషక విలువలపై అవగాహన పెంచడం లక్ష్యంగా, శేరిపల్లి పెద్దతండ అంగన్వాడి కేంద్రంలో ప్రత్యేక పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలు, బాలింతలు, కిశోర బాలికలు మరియు వారి కుటుంబ సభ్యులకు సిరి ధాన్యాలు, చిరుధాన్యాల ప్రాముఖ్యతను వివరించి, పోషకాహార లోపాలను తగ్గించేందుకు తీసుకోవలసిన ఆహారంపై అవగాహన కల్పించారు. తీవ్ర తక్కువ బరువు మరియు మధ్యస్థ తక్కువ బరువు సమస్యలతో ఉన్న చిన్నారులకు ఆకలి పరీక్షలు నిర్వహించి, తల్లులకు తగిన పోషకాహార సూచనలు అందించారు. అలాగే "1000 రోజుల ప్రాముఖ్యత"ను వివరించి, గర్భిణీ స్త్రీలు తగిన పోషకాహారం తీసుకోవడం ద్వారా పుట్టబోయే బిడ్డ ఆరోగ్యవంతంగా ఉండే అవకాశం ఉంటుందని తెలియజేశారు. అంగన్వాడి కేంద్రం ద్వారా అందించే పౌష్టికాహారాన్ని అర్హులైన ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ చంద్రకళ, సూపర్వైజర్లు చిట్టెమ్మ, విజయలక్ష్మి, అంగన్వాడి టీచర్లు శాంతాబాయి, పద్మ, సునీత, సుజాత మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా స్థానికంగా పోషకాహారంపై అవగాహన పెంచడం మరియు తల్లి, పిల్లల ఆరోగ్యానికి మద్దతుగా నిలిచింది.

# పర్యవేషణ లోపం లేకుండా ప్రభుత్వ ఆదాయాన్ని పెంచండి

**- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**
**-తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ (టిజీ ఎండీసీ)పని తీరుపై సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే**

**హైదరాబాద్, ఏప్రిల్ 17(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
: ఈరోజు శాసనసభ కమిటీ హాల్ లో ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్,షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రాష్ట్ర ఖనిజాభివృది సంస్థ పనితీరుపై సమీక్ష సమావేశం ను నిర్వహించారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులైన జహీరాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి,జుక్కల్ ఎమ్మెల్యే శ్రీ లక్ష్మీ కాంతారావు, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మరియు శాసనసభ కార్యదర్శి డాక్టర్




నరసింహాచార్యులు ఇతర సిబ్బంది తోపాటు రాష్ట్ర ఖనిజాభివృది సంస్థ సెక్రటరీ శ్రీ ఎన్ శ్రీధర్ , తెలంగాణా రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ సుశీల్ ఇతర సిబ్బందితోపాటు తెలంగాణ ఆడిట్ జనరల్ మాధవి గారు పాల్గొన్నారు. ఈ సమావేశంలో తెలంగాణా రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. ఈ సందర్భంగా చైర్మన్ వీర్లపల్లి శంకర్ గారు మాట్లాడుతూ...రాష్ట్ర ఖనిజ సంపదను అందరికీ అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.పర్యవేషణ లోపంతో గతంలో ఇసుక,మైనింగ్ అక్రమ తవ్వకాల వల్ల ప్రభుత్వ ఆదాయానికి నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు.గత ప్రభుత్వం రాష్ట్ర వనరులను సామాన్యునికి అందకుండా చేసి కొందరి ఆదాయమును పెంచిందని తెలిపారు.రాష్ట్ర ముఖ్య మంత్రి గారి ఆదేశానుసారం దళారీ వ్యవస్థను నిర్మూలించి ఇసుకను సామాన్యునికి అందేటట్లు రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ కృషి చేయటం అభినందనీయం అని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్లు కట్టే ప్రతి పేదవాడికి ఇసుకను ఉచితంగా అందించాలానే లక్ష్యంతో ప్రస్తుత ప్రభుత్వం పని చేస్తుంది అన్నారు. సంస్థ ద్వారా రాష్ట్ర ఆదాయాన్ని పెంచే మార్గాలను అన్వేషించాలని కోరారు.

# పాస్టర్లకు గుడ్ ఫ్రైడే శుభవార్త

**గౌరవ వేతనం కోసం 30 కోట్లు విడుదల**

**అమరావతి, ఏప్రిల్ 17(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
గుడ్‌ఫ్రైడే ముందు రోజు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పాస్టర్లకు సీఎం చంద్రబాబు శుభవార్త చెప్పారు. నెలకు రూ.5వేలు చొప్పున గౌరవ వేతనం విడుదలకు సీఎం గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే పాస్టర్లకు గౌరవవేతనం ఇస్తామని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 8,427 మంది పాస్టర్లకు 2024 మే నుంచి నవంబర్ వరకు 7 నెలల



కాలానికి రూ.30 కోట్లు విడుదల చేశారు. యువగళం పాదయాత్ర సమయంలో పాస్టర్లకు గౌరవ వేతనం అందిస్తామని మంత్రి లోకేశ్ హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చాక ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం హామీని అమలు చేసింది. అందులో భాగంగానే పాస్టర్లకు నెలకు రూ. 5 వేలు చొప్పున గౌరవ వేతనం ఇవ్వాలని సీఎం చంద్రబాబు నాయుడు గురువారం నిర్ణయించారు. ఈ ఏడు నెలలకు ఒకొక్క పాస్టర్‌కు రూ. 35, 000 చొప్పున లబ్ది చేకూరనుంది. ప్రభుత్వం అధికారం చేపట్టిన అనంతరం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన హామీలను వరుసగా అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే కూటమి ప్రభుత్వం పలు హామీలను అమలు చేసింది. మరికొన్ని హామీలు అమలు చేయాల్సి ఉంది.

# మల్లీశ్వరి ఆత్మహత్యకి కారణమైన వ్యక్తికి ఉరి శిక్ష విధించాలి

**- నల్ల శ్రీకాంత్ జాంభవ్**



**చింతపల్లి, ఏప్రిల్ 17(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
చింతపల్లి మండల కేంద్రంలోని మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం ముందు మల్లేశ్వరి కి నివాళులు అర్పించడం జరిగింది, ఎంఎస్ఎఫ్ దేవరకొండ నియోజకవర్గం ఇంచార్జ్ నల్ల శ్రీకాంత్ జాంభవ్ మాట్లాడుతూ నిడమనూరు మండలం బోక్కమంతలపహాడ్కు గ్రామానికి చెందిన దళిత బిడ్డ మల్లీశ్వరి, అదే గ్రామానికి చెందిన జానారెడ్డి కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు, జానారెడ్డి మల్లేశ్వరిని పెళ్లి చేసుకుంటానని, చెప్పి కలిసి తిరిగారు నెల రోజుల కిందట జానారెడ్డి మల్లీశ్వరిని కాదని, వేరే అమ్మాయిని వివాహం చేసుకున్నాడు, విషయం తెలిసిన మల్లేశ్వరి మనస్థాపానికి గురైంది, ఈనెల 13న హైదరాబాదులోనే హాస్టల్లో అధిక మోతాదులో మత్తు ఇంజక్షన్ తీసుకుని ఆత్మహత్య చేసుకుంది, తన చావుకారమైన తొమ్మిది మందిని అని వారి పేర్లు మెసేజ్ పెట్టినట్టు తెలిసింది,మల్లీశ్వరి చావు కారణమైన వారిని ఉరి శిక్ష విధించాలని , మల్లేశ్వరి కుటుంబానికి న్యాయం చేయాలని,దీనిపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వారి ఇంట్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, కొంత ఇంటి స్థలం ఇప్పించాలని, 50 లక్షలు కుటుంబానికి ప్రభుత్వం అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు, వింజమూర్ కృష్ణ మాదిగ, మండల ఉపాధ్యక్షులు నల్ల కాశయ్య, నల్ల ప్రసాద్, వింజమూరు సూర్య, ఎంఎస్ఎఫ్ చింతపల్లి మండల అధ్యక్షులు రమేష్, రాజు, వింజమూరు కళ్యాణ్, శివ రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# యంగ్ గ్లోబల్ లీడర్స్ అవార్డుకు ఎంపికైన కేంద్ర మంత్రి



**హైదరాబాద్, ఏప్రిల్17(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
తెలుగుదేశం సీనియర్ నాయకుడు, కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడును ప్రతిష్ఠాత్మక గ్లోబల్ అవార్డు వరించింది. 'ది ఫోరం ఆఫ్ యంగ్ గ్లోబల్ లీడర్స్' సంస్థ అవార్డుకు కేంద్ర మంత్రి ఎంపికయ్యారు. ప్రపంచవ్యాప్తంగా 50 దేశాలకు చెందిన 116 మందిని ఈ అవార్డులకు ఎంపిక చేయగా.. ఈ జాబితాలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుతో పాటు మరో ఆరుగురు భారతీయులు చోటు దక్కించుకున్నారు. వేర్వేరు రంగాల్లో తమదైన ముద్ర వేసి, ప్రపంచ స్థితిగతుల అభివృద్ధికి కృషి చేసిన 40 ఏళ్ల లోపు వ్యక్తులను యంగ్ గ్లోబల్ లీడర్స్ సంస్థ అవార్డులతో సత్కరిస్తుంది.

# చెన్నైలో పరిశ్రమలపై స్టాండింగ్ కమిటీ భేటీ

**-పరిశ్రమల ప్రతినిధులతో ఎంపీ మల్లు రవి చర్చ**
**-నాగర్‌కర్నూల్ పరిధిలో యువతకు పరిశ్రమలు, శిక్షణా అవకాశాల పై సూచనలు**



**హైదరాబాద్, ఏప్రిల్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
తమిళనాడు రాజధాని చెన్నైలో గురువారం నిర్వహించిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో పరిశ్రమల అభివృద్ధి, ఉపాధి అవకాశాలపై కీలక చర్చలు జరిగాయి. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఎంపీల ఫోరం కన్వీనర్, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ మల్లు రవి పాల్గొన్నారు. ఎంఎస్ఎంఈ రంగం, బ్యాంకింగ్ రంగం ప్రాధాన్యత, యువతకు పరిశ్రమల ద్వారా ఉపాధి అవకాశాలపై టాటా, ఓలా, బజాజ్, పీఆర్‌వీటీ ఇండస్ట్రీస్ వంటి ప్రముఖ సంస్థల ప్రతినిధులతో ఎంపీ మల్లురవి సుదీర్ఘంగా చర్చించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న విధానాలు, వాటి అమలు స్థితిగతులపై సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ "నాగర్‌కర్నూల్ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో నిరుద్యోగం సమస్యను తీర్చేందుకు ఉద్యోగ మేళాలు నిర్వహిస్తున్నాం. పరిశ్రమల స్థాపనకు అనుకూల వాతావరణం కల్పిస్తూ, స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్లు ఏర్పాటు చేసి యువతకు శిక్షణ అందిస్తున్నాం" అని తెలిపారు. ఇక ఇటీవల యంగ్ ఇండియా స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ ద్వారా నాగర్‌కర్నూల్ పరిధిలో పైలెట్ ప్రాజెక్టుగా శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించాలని ప్రతిపాదించారు. ఈ మేరకు యూనివర్సిటీ రిజిస్ట్రార్ & ఓఎస్‌డీ చమన్ మోతకు తన ప్రతినిధి ద్వారా వినతిపత్రాన్ని అందజేశారు.

# కక్ష సాధింపు తోనే కాంగ్రెస్ అగ్ర నేతలపై కేసులు

**- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



**హైదరాబాద్, ఏప్రిల్ 17(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
నేషనల్ హెరాల్డ్ కేసులో ఏఐసీసీ అగ్ర నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పేర్లను ఈడీ ఛార్జ్ షీట్ లో చేర్చడాన్ని నిరసిస్తూ టీపీసీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా లో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,పాల్గొన్నారు. గన్ పార్క్ నుంచి బషీర్ బాగ్ ఈడీ కార్యాలయం వరకు భారీగా పార్టీ శ్రేణులు ర్యాలీ నిర్వహించాయి. అనంతరం ఈడీ కార్యాలయం ముందు బైఠాయించిన నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీకి చెందిన నేషనల్ హెరాల్డ్ కు రూ.90 కోట్లు రుణం ఇస్తే మనిలాండరింగ్ జరిగినట్లు ఎలా అవుతుందని ప్రశ్నించారు. రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై అక్రమ కేసులు పెట్టి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు.ఈ ధర్నా లో ఏఐసీసీ ఇన్ చార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, పార్టీ నాయకులు హాజరయ్యారు..

## పాఠకులకు గమనిక:




మీరు ఎదుర్కొంటున్న సమస్యలను వివరణాత్మకంగా మాకు తెలియజేయండి. ప్రభుత్వ అధికారుల మరియు ప్రజల మధ్య వారధిగా నిలిచి, మా ప్రత్యేక విలేకరుల బృందం సంబంధిత అధికారులను సంప్రదించి, పరిష్కారం కోసం కృషి చేస్తుంది.
నిజం బయటకి తీయటం కోసం, నిజాయితీ కోసం నీలగిరి ఎక్స్ ప్రెస్ న్యూస్ సంప్రదించండి.
అన్ని వేళాల మీతో పాటు ఉంటుంది.
ఈమెయిల్: neelagiriexpress@gmail.com
సంప్రదింపు నెంబర్: 9705770909
మీ ప్రతిభావంతమైన భాగస్వామ్యంతో సమాజానికి మంచి మార్పు తీసుకురావడం మా లక్ష్యం.

**మీ గొంతుకకు మేమే వేదిక - నీలగిరి ఎక్స్‌ప్రెస్!**

# ప్రపంచ హీమో ఫీలియా దినం ర్యాలీ నీ ప్రారంభించిన

**-డాక్టర్ వి విజయలక్ష్మి డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ**
**- జె.శ్రీనివాసులు హెల్త్ ఎడ్యుకేటర్**



**షాద్ నగర్, ఏప్రిల్ 17(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ప్రపంచ హిమోఫిలియా దినం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చించోడు యు పి హెచ్ సి షాద్నగర్ దగ్గర డాక్టర్ స్రవంతి గారి ఆధ్వర్యంలో హెల్త్ ఎడ్యుకేటర్ జే శ్రీనివాసులు ఏర్పాటు చేసిన ర్యాలీని షాద్నగర్ డివిజన్ డిప్యూటీ డిఎంహెచ్ డాక్టర్ వి. విజయలక్ష్మి గారు ప్రారంభించారు. ఈ ర్యాలీ యు పి హెచ్ సి ఏరియాలోని ఇందిరానగర్ కాలనీలో హిమోఫిలియాను అరికట్టాలి, రక్తహీనతను అరికట్టాలి అను నినాదాలతో ర్యాలీని నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీ అనంతరము యు పి హెచ్ సి లో హీమో ఫెలియా గురించి అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో డాక్టర్ వి. విజయలక్ష్మి గారు మాట్లాడుతూ హిమోఫిలియా అనేది వంశపారంపర్య జన్యు పరిస్థితి , ఇది రక్తం గడ్డ కట్టే సామర్థ్యాన్ని ప్రభావితం చేస్తుంది అని, గాయమైనప్పుడు హిమోఫిలియా లేని వారితో పోలిస్తే హీమో ఫెలియా ఉన్న వ్యక్తులు ఎక్కువగా రక్తస్రావానికి గురి అవుతారని డాక్టర్ విజయలక్ష్మి గారు తెలియజేశారు. ప్రపంచ హేమోఫిర్యా దినోత్సవం 1989లో వరల్డ్ ఫెడరేషన్ ఆఫ్ హీమోపిలియా ప్రారంభించింది అని, మరియు వరల్డ్ ఫెడరేషన్ ఆఫ్ హిమోఫిలియా స్థాపకుడు ఫ్రాంక్ స్నాబ్డేల్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఏప్రిల్ 17న దీన్ని జరుపుకోవడానికి ఎంపిక చేయబడింది అని, ఇది 10వ శతాబ్దంలో హిమోఫిలియా కనుగొనబడింది అని , ప్రజలు తీవ్ర ఆసక్తిని కనబరిచి ప్రారంభించారు , ముఖ్యంగా మగవారిలో రక్తస్రావం కారణంగా చిన్న గాయాలు తర్వాత మరణానికి కారణం అయ్యారని , అప్పట్లో ఈ వ్యాధి అబులాసిస్ అని పిలిచేవారు అని, కానీ పరిమిత సాంకేతిక పరిజ్ఞానం కారణంగా అది నయం కాలేదు అని తెలియజేశారు. ఈ వ్యాధి ముఖ్యంగా ఐరోపా రాజ్య కుటుంబాలలో సాధారణంగా మరియు ఆస్పిరిన్ చికిత్స పొందింది, ఇది రక్తము మరింత పల్చబడి , పరిస్థితి మరింత దిగజారింది. 1803లో ఫిలాడెల్ఫియా కు చెందిన డాక్టర్ జాన్ కాన్రాడ్ ఒట్టో " బ్లీడర్స్" అని పిలువబడే వ్యక్తులను అధ్యయనం చేయడం ప్రారంభించారు అని, మరియు ఇది వారి తల్లుల ద్వారా మగవారికి సంక్రమించే వంశపారంపర్య అనారోగ్యమని చెప్పారు అని, 1937లో హీమోపిలియా జన్యుపరమైన రుగ్మత రెండు రకాలుగా విభజించబడింది A అండ్ B అని, కానీ అప్పటివరకు సరైన చికిత్స కనపడలేదు. అప్పుడు డబ్ల్యూ ఎఫ్ హెచ్ పుట్టినరోజు ల వ్యవస్థాపకుడు సందర్భంగా హేమో-ఫీలియా వ్యాధి గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి ఏప్రిల్ 17 ను ఎంచుకున్నారు అని విజయలక్ష్మి గారు తెలియజేశారు. హీమో పీలియా వ్యాధితో బాధపడుతున్న రోగులకు రక్తంలో ప్రోటీన్ ఉండదు అని, దీనిని గడ్డకట్టే కారకం అని కూడా అంటారు అని చెప్పారు. ఈ ప్రోటీన్ ప్లేట్ లెట్స్ తో కలిసి గాయపడిన ప్రదేశంలో రక్తస్రావం అవ్వడానికి పనిచేస్తుందని, అంటే గాయం తరువాత ఒక వ్యక్తికి ఎక్కువ కాలం రక్తస్రావం అవుతుంది అని మరియు వారు అంతర్గత రక్తస్రావానికి ఎక్కువ అవకాశం ఉంటుందని, రక్తస్రావం ఎక్కువగా ఉంటే అది ప్రాణాంతకం కావచ్చు అని డాక్టర్ విజయలక్ష్మి తెలియజేశారు. చికిత్స హిమోఫిలియా కు ప్రధాన చికిత్స రీప్లేస్మెంట్ తెరఫీ అని, గడ్డకట్టే కారకము (హీమో ఫెలియా A కోసం) లేదా క్లాటింగ్ ఫ్యాక్టర్ (హేమోఫిలియా B కోసం) ఒక్క గాడతలు నెమ్మదిగా డ్రిప్ చేయబడుతాయి అని లేదా సిరలో కి ఇంజెక్ట్ చేయబడతాయి అని, ఈ కషాయాలు తప్పిపోయిన లేదా తక్కువగా ఉన్న గడ్డకట్టే కారకాన్ని భర్తీ చేయడంలో సహాయపడతాయని చెప్పారు. ఈ సంవత్సరము ఈ వ్యాధి యొక్క థీమ్ " అందరికీ సమానమైన యాక్సెస్, అన్ని రక్తస్రావం రుగ్మతలను గుర్తించడం " అని డాక్టర్ విజయలక్ష్మి గారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్ స్రవంతి, ఎమ్. ఎల్ . హెచ్.పి. వైద్యాధికారులు డాక్టర్ జగదీష్ , డాక్టర్ సంధ్య, హెల్త్ ఎడ్యుకేటర్ జె. శ్రీనివాసులు, డిపిఎమ్ఓ వెంకటేశ్వర్లు, హెల్త్ సూపర్వైజర్లు చంద్రకళ, శ్రీరామ, అమృత, ల్యాబ్ టెక్నీషియన్ శివ, గౌస్, చించోడు మరియు పి.పి యూనిట్ ఏఎన్ఎంలు మరియు ఆశలు పాల్గొన్నారు.

# మరోమారు రాహుల్ అమెరికా పర్యటన

**21,22 తేదీల్లో ఖారారైనట్టు వెల్లడి**



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 17( నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మరోమారు అమెరికా పర్యటనకు వెళ్లనున్నారు. ఈ మేరకు ఆయన పర్యటనకు సంబంధించిన షెడ్యూల్ ఖరారైంది. ఆయన ఈనెల 21 నుంచి 22 వరకు అగ్రరాజ్యం యూఎస్‌లో పర్యటించనున్నారు. ఆ పార్టీ నేత పవన్ ఖేడా గురువారం ఎక్స్ వేదికగా ఈ విషయాన్ని వెల్లడించారు. ఏప్రిల్ 21, 22 తేదీల్లో రాహుల్‌గాంధీ యూఎస్ లో పర్యటిస్తారని ఖేడా తెలిపారు. ఈసందర్భంగా ఆయన రోడ్ ఐలాండ్‌లోని బ్రౌన్ యూనివర్సిటీని సందర్శిస్తారన్నారు. ఆ వర్సిటీ-లోని విద్యార్థులు, అధ్యాపకులతో మాట్లాడతారని తెలిపారు. దీనికి ముందు ఆయన ఎన్నారై సంఘ సభ్యులతో పాటు ఇండియా ఓవర్సీస్ కాంగ్రెస్ సభ్యులతోను సమావేశమవుతారని వెల్లడించారు. ఇక, గతేడాది సెప్టెంబరులో రాహుల్ మూడ్రోజులు యూఎస్‌లో పర్యటించారు. ఈ పర్యటన సమయంలో ఆయన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాల్లో రాహుల్ రిజర్వేషన్లు, భారత్‌లో మతస్వేచ్ఛ వంటి అంశాలపై మాట్లాడారు. ఈ వ్యాఖ్యలు దేశీయంగా తీవ్ర దుమారం రేపాయి. సిక్కులను ఉద్దేశిస్తూ చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారితీశాయి. భాజపా ఆయన మాటలను ఖండించింది. విదేశాల్లో భారత్ పరువు తీస్తున్నారని మండిపడింది.

# రాజీవ్ యువశక్తి పథకం దరఖాస్తులు ఈనెల 24 గడువు లోపు సమర్పించాలి

**-ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి**



**వెల్దండ ఏప్రిల్ 17( నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
వెల్దండ మండలం కేంద్రంలో అన్ని గ్రామ పంచాయతీల యందు రాజీవ్ యువశక్తి పథకం నందు ఆన్లైన్ నందు దరఖాస్తులు చేసుకున్న దరఖాస్తుదారులు తమ దరఖాస్తులను 24/4/2025 సాయంత్రం ఐదు గంటల లోపు వెల్దండ మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు సమర్పించవలసిందిగా కోరడమైనది తదుపరి వచ్చే దరఖాస్తులను తిరస్కరించడం జరుగుతుంది . కావున దరఖాస్తుదారులందరూ తమ దరఖాస్తులపైన పేర్కొన్న తేదీల్లో కార్యాలయం నందు సమర్పించగలరని వెల్దండ ఎంపీడీవో కే సత్యపాల్ రెడ్డి వివరించారు

# బిల్లు ప్రభుత్వానికి త్రిల్లు సార్ గారికి ఇరిగేషన్ ఆఫీసా లేక చార్జింగ్ స్టేషనా...?






**-ప్రభుత్వ కార్యాలయాలు కాస్త చార్జింగ్ స్టేషన్ లా మారిపోతున్నాయా?**
**-ప్రభుత్వ కార్యాలయాలను చార్జింగ్ స్టేషన్లుగా మార్చేసిన ఇరిగేషన్ అధికారులు**
**-దర్జాగా విద్యుత్ చౌర్యం చేస్తూ దొరికిపోయిన షాద్ నగర్ నీటిపారుదల శాఖ అధికారి**
**- షాద్ నగర్ పట్టణంలో ఇరిగేషన్ అధికారుల రూటే సపరేటు**

షాద్ నగర్, ఏప్రిల్ 17(నీలగిరి ఎక్స్‌ప్రెస్)

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని నీటి పారుదల శాఖ కార్యాలయంను ఈవీ కారులకు చార్జింగ్ స్టేషన్ అడ్డాగా తయారు చేశారు. అధికారులు దర్జాగా కార్లలో ఇంటి నుండి బయలుదేరి వచ్చి ఎంచక్కా ఆఫీస్ కార్యాలయంలో విద్యుత్ చౌర్యం చేస్తున్నారు. ఈ మధ్యకాలంలో విద్యుత్ కార్ల వాడకం అధికమైన నేపథ్యంలో ఇంటి దగ్గర చార్జింగ్ పెడితే వందలు దాటి వేలల్లో బిల్లు తడిచి మోపడౌతుందన్న కారణంతో చూసేవారెవరు అడిగే వారెవరు అనే ధీమాతో ఎంచక్కా కార్యాలయంలోనే చార్జింగ్ స్టేషన్ గా ఏర్పాటు చేసుకున్నారు. పేదవారికి 200 యూనిట్లు దాటిందంటే చాలు దాదాపు 1500 రూపాయల తగ్గకుండా బిల్లులు వేస్తున్న విద్యుత్ శాఖ మరి ఇలా విద్యుత్తు చౌర్యం చేస్తున్న అధికార కార్యాలయాలపై ఎందుకు ఉదాసనీయంగా వ్యవహరిస్తున్నారు. దర్జాగా విద్యుత్ చౌర్యం చేస్తున్న ఇరిగేషన్ అధికారులపై విద్యుత్ శాఖ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే. చార్జింగ్ స్టేషన్ అడ్డాగా మారిన నీటిపారుదల శాఖ అధికారులను ప్రశ్నించేదెవరు చర్యలు తీసుకునేది ఎవరో చూడాల్సిందే.

# ఆకుతోటపల్లిలో “జై బాపు జై భీమ్ జై సంవిధాన్” పాదయాత్ర ఘన ఆరంభం






ఆమనగల్, ఏప్రిల్ 17(నీలగిరి ఎక్స్‌ప్రెస్)

ఆమనగల్ మండలానికి చెందిన ఆకుతోటపల్లి గ్రామంలో “జై బాపు జై భీమ్ జై సంవిధాన్” పాదయాత్ర వైభవంగా ప్రారంభమైంది. దేశ నిర్మాణానికి శిల్పులు అయిన మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, భారత రాజ్యాంగాన్ని స్మరించుకునే విధంగా ఈ పాదయాత్రకు శుభారంభం జరిగింది. సామాజిక న్యాయం, రాజ్యాంగ ప్రాథమిక విలువల పరిరక్షణకు చిహ్నంగా ఈ యాత్ర ముందుకుసాగుతోంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసనసభ్యులు శ్రీ కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరై, ప్రజల్లో రాజ్యాంగ పరిజ్ఞానం పెంపొందించేందుకు పాదయాత్రలెంత కీలకమో తన ప్రసంగంలో విశదీకరించారు. రాష్ట్ర సాంస్కృతిక




సారధి చైర్మన్ శ్రీమతి వెన్నెలక్క ఈ కార్యక్రమంలో పాల్గొని, బాబాసాహెబ్ సిద్ధాంతాలను నేటి తరానికి చేరవేయాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యుడు శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహా, మాజీ జెడ్పిటిసి సభ్యుడు శ్రీనివాసరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తెల్గమల్ల జగన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మానయ్య పాల్గొన్నారు. అలాగే మాజీ సర్పంచులు వెంకటరమణారెడ్డి, బలరాం, సత్యం, ఉపసర్పంచి అంజన్ రెడ్డి, మాజీ ఎంపీపీ అనిత, విజయ్, శ్రీశైలం ప్రసాద్, మాజీ ఉపసర్పంచి కొప్పు శేఖర్ గౌడ్, మాజీ యువజన అధ్యక్షుడు రాజు, గోవింద్, కొండయ్య, షఫీ, నరసింహా, బుచ్చయ్య, చిన్న కృష్ణయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

# చెట్టు = అమ్మ
# చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**
-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.
-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.
-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**
-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.
-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.
చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

“ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!”
మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

## మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే మరియు ఫేర్వెల్ పార్టీ



మంచాల, ఏప్రిల్ 17(నీలగిరి ఎక్స్‌ప్రెస్)

మంచాల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఈరోజు విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే మరియు ఫేర్వెల్ పార్టీ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎంఈఓ రాందాస్, ZPHS(B) కాంప్లెక్స్ హెచ్ఎమ్ నారాయణరెడ్డి, ZPHS(G) కాంప్లెక్స్ ఝాన్సీ, ప్రాథమిక పాఠశాల హెడ్ మిస్ట్రెస్ రుబియాన, కంప్యూటర్ ఆపరేటర్ కన్నయ్య, సీఆర్పీలు జగదీష్, గిరీష్, ఐఈఆర్పీలు సత్యనారాయణ, యాదయ్య, మాజీ కోఆప్షన్ మెంబర్ బాలరాజ్, ఆల్ ఫ్రెండ్ యూత్ అసోసియేషన్ ప్రతినిధి శేఖర్ పాల్గొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు మరియు పాఠశాల ఉపాధ్యాయులు ప్రత్యేకంగా హాజరైన ఈ కార్యక్రమంలో, పిల్లలు పాఠశాలలో గడిపిన అనుభవాలను మరియు బోధనలను ప్రదర్శించారు. ఉపాధ్యాయుల నిరంతర శ్రమ ద్వారా విద్యార్థులు పొందిన విజ్ఞానం, ప్రగతిని గుర్తించిన ముఖ్యఅతిథులు, విద్యార్థుల భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## రోడ్డు సుందరీకరణలో భాగంగా చెట్లను తొలగిస్తున్న పంచాయతీ సిబ్బంది



వెల్దండ ఏప్రిల్ 17( నీలగిరి ఎక్స్‌ప్రెస్):

వెల్దండ మండల కేంద్రంలో అంబేద్కర్ స్టార్చ్ దగ్గర రోడ్డుకు ఇరువైపులు ఉన్న చెట్లను రోడ్డుకు అడ్డంగా ఉన్న రాళ్లను తొలగించి శుభ్రపరుస్తున్న వెల్దండ గ్రామపంచాయతీ సిబ్బంది

# ఉపాధ్యాయుల సమస్యల సాధన పిఆర్‌టీయూ తోనే సాధ్యంఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి





వనపర్తి,ఏప్రిల్ 17( నీలగిరి ఎక్స్‌ప్రెస్):

ఉపాధ్యాయుల సమస్యలను సాధించే క్రమంలో పి ఆర్ టి యు తెలంగాణ స్టేట్ సంఘం ఎల్లప్పుడూ ముందుంటుందని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి అన్నారు. సంఘ వనపర్తి జిల్లా శాఖ ఆధ్వర్యంలో గురువారం దాచ సులోచన ఫంక్షన్ హాల్ వనపర్తి నందు నిర్వహించిన తెలంగాణ పిఆర్టియు జిల్లా గౌరవ అధ్యక్షులు శ్రీ కొంకల శివకుమార్ ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమంలో పాల్గొనిన శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూతక్షణమే పిఆర్సి ఇప్పించే ఏర్పాటు,పెండింగ్ లో ఉన్న 5 బిఏలు విడుదల, నగదు రహిత హెల్త్ కార్డులు ఎర్పాటు, సిపిఎస్ రద్దు,2003 డిస్సీ వారికి పాత పెన్షన్ ను ఇప్పించుట, పెండింగ్ లో ఉన్న అన్ని రకాల బిల్లుల క్లియరెన్స్ రాబోయే 8నెలల్లో మొత్తంగా 8000 కోట్ల రూపాయలను విడుదల చేయించి తీరుతామని తదనుగుణంగా ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకు వస్తామని తెలియ జేయడం జరిగింది. ఈ సందర్భంగా 50 సంవత్సరాల చరిత్ర గల సంఘము స్వర్ణోత్సవాల సమావేశాలు ముఖ్యమంత్రి సమక్షంలో సంఘం జరుపుకోబోతుందని తెలియ జేయడం జరిగింది ఈ సందర్భంగా శివ కుమార్ పాఠశాలకు, పి ఆర్ టి ఎస్ సంఘానికి చేసిన సేవలను కొనియాడారు. ఇట్టికార్యక్రమంలో విద్యాశాఖ అధికారి వనపర్తి జిల్లా శ్రీ అబ్దుల్ ఘని,సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు పేరి వెంకట్ రెడ్డి , పిఆర్టియు వనపర్తి జిల్లా అధ్యక్షులు ఎమ్. బౌద్ధ రెడ్డి , ప్రధాన కార్యదర్శి సూర చంద్రశేఖర్ ఇతర రాష్ట్ర, జిల్లా,మండల బాధ్యులు, సోదర ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు,ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, బంధు మిత్రులుపాఠశాల విద్యార్థిని,విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భూభారతి చట్టం.అవగాహన సదస్సు నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్



**వంగూర్ ఏప్రిల్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
వంగూరు మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టంపై అవగాహన పెంపొందించుకోవాలని నాగర్కర్నూల్ జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ పేర్కొన్నారు భూ సమస్యల స్వతర పరిష్కారం రైతుల మేలుకోసము ప్రజా పాలన ఇది ఒక చరిత్రత్మక ఘట్టం అని పేర్కొన్నారు గురువారము వంగూర్ మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన రైతు వేదిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన భూభారతి చట్టంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు కెవిఎన్ రెడ్డి మాట్లాడుతూ చట్టంపై అవగాహన కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల వద్దకు పాలన సాగిస్తూ భూ సమస్యల పరిష్కారం కొరకు భూభారతి చట్టం తీసుకురావడం జరిగింది భూభారతి చట్టం వలన రైతులకు మేలు జరగబోతుంది అధికారాలు కలెక్టర్ ఆర్డిఓకు కట్టబెడుతూ భూ పరిష్కార దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తుంది . భూభారతి చట్టం తీసుకురావడం వలన పెండింగ్లో ఉన్న భూ సమస్యలను స్వతరమే పరిష్కరించుకోగలుగుతాము అదేవిధంగా పట్టాదారు పాస్ బుక్కులు ఏమైనా పేర్లు తప్పులు ఉన్నచో ఆర్డీవోలు దాన్ని సరిదిద్దడానికి వీలు కల్పించబడింది కనక మునుముందు ప్రజలకు గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించి భూభారతి చట్టము వలన కలిగే ప్రయోజనాలను వివరించడం జరిగింది . అదేవిధంగా రాష్ట్రంలో రెవెన్యూ వ్యవస్థను పటిష్టంగా తయారు చేసి భూ పరిష్కారాలు మరియు భూభారతి వల్ల భూ పరిష్కారం తొందరగా పరిష్కారం అవుతాయని రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు కెవియన్ రెడ్డి వివరించారు ఈ కార్యక్రమంలో కమిషన్ సభ్యులు నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దేశినేని పండితరావు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో అధికారులు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు పార్టీ కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# మెట్రో విస్తరణకు రూ.11,693 కోట్లు రుణమివ్వండి

**-జైకా ప్రతినిధులతో సీఎం రేవంత్ భేటీ**



**హైదరాబాద్, ఏప్రిల్ 17 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రాష్ట్రంలో చేపడుతున్న పలు అభివృద్ధి పనులకు నిధులను సమీకరించేందుకు తెలంగాణ ప్రభుత్వం జైకాతో చర్చలు జరిపింది. జపాన్ లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం గురువారం జపాన్ ఇంటర్నేషనల్ కోఆపరేషన్ ఏజెన్సీ జైకా ఉన్నత యాజమాన్యంతో సమావేశమైంది. ముఖ్యమంత్రితో పాటు- ప్రభుత్వ ఉన్నతాధికారులు జైకా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ షోహెయ్ హరా, ఆ సంస్థ సీనియర్ మేనేజర్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెట్రో రైలు రెండో దశ, మూసీ పునరుజ్జీవనం, రీజనల్ రింగ్ రోడ్డు నుంచి అవుటర్ రింగ్ రోడ్డుకు అనుసంధానించే రేడియల్ రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు ఆర్థిక సాయం అందించాలని జైకాను కోరింది. పెట్టుబడిదారులను ఆకర్షించేలా తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సానుకూల విధానాలు, ప్రపంచ పెట్టుబడుల గమ్యస్థానంగా హైదరాబాద్ను అత్యంత ఆకర్షణీయమైన నగరంగా అభివృద్ధి చేసేందుకు చేపట్టిన మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల గురించి ముఖ్యమంత్రి ఈ సమావేశంలో వివరించారు. కేంద్ర ప్రభుత్వంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా రూ. 24,269 కోట్ల అంచనాలతో చేపట్టనున్న మెట్రో రైలు రెండో దశ ప్రతిపాదనలు ఇప్పటికే కేంద్రం తుది పరిశీలనలో ఉన్నాయని జైకా బృందానికి వివరించారు. ఈ ప్రాజెక్టుకు అవసరమయ్యే వ్యయంలో 48 శాతం.. అంటే రూ.11,693 కోట్లు-. రుణం అందించి మద్దతు ఇవ్వాలని కోరారు. భారత ప్రభుత్వ విదేశీ రుణ నిబంధనలను రాష్ట్ర ప్రభుత్వం ఖచ్చితంగా పాటిస్తుందని చెప్పారు. మెట్రో తో పాటు- మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుకు మరియు కొత్త రేడియల్ రోడ్లకు నిధులు సమకూర్చాలని ముఖ్యమంత్రి కోరారు. హైదరాబాద్ నగరాన్ని న్యూయార్క్, టోక్యో లాంటి ప్రపంచ నగరాలతో సమానంగా అభివృద్ధి చేయాలనే తన ఆలోచనలను ముఖ్యమంత్రి వారితో పంచుకున్నారు. జైకాకు, తెలంగాణతో ఏళ్లకేళ్లుగా సంబంధాలున్నాయని జైకా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ షోహెయ్ హరా అన్నారు. మెట్రో రైలు విస్తరణతో పాటు-, అర్హతలున్న ఇతర అభివృద్ధి ప్రాజెక్టులకు జైకా నుంచి ఆర్థిక సాయం పొందేందుకు కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రదించాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సీఎం ముఖ్య కార్యదర్శి వి. శేషాద్రి, మెట్రో రైలు ఎండీ ఎన్వీఎస్ రెడ్డి, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, తెలంగాణకు చెందిన ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

# బీజేపీని ఓడించడమే మా ప్రథమ లక్ష్యం

**-కేసులతో కాంగ్రెస్ అగ్రనేతలను ఇరికించేయత్నం**
**-ఈడి కార్యాలయం ముందు ధర్నాలో మీనాక్షి నటరాజన్**



**హైదరాబాద్ ఏప్రిల్ 17 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
బీజేపీని ఓడగొట్టడమే మా లక్ష్యం అని కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ చెప్పారు. నేషనల్ హెరాల్డ్ కేసు చార్జ్‌షీట్‌లో రాహుల్ గాంధీ, సోనియాగాంధీల పేర్లు చేర్చడంపై కాంగ్రెస్ శ్రేణులు అగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే గురువారం హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయం ముందు కాంగ్రెస్ నేతలు ధర్నాకు దిగారు. ఈ ధర్నాలో టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీ వెంకట్, మాజీ ఎంపీ విహెచ్‌తో పాటు- తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేస్తూ, కాంగ్రెస్ పార్టీ తప్పుడు వ్యవహారాలపై పోరాటం చేస్తుందని ప్రకటించారు. గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రాహుల్ గాంధీ, ప్రధాని నరేంద్ర మోడీకి తగిన సందేశాన్ని పంపినట్లు ఆమె తెలిపారు. మోడీ సర్కార్ కక్షపూరిత రాజకీయాలు చేస్తూ, రాహుల్ గాంధీకి నోటీసులు ఇచ్చింది. ఇప్పుడు దేశంలో ఆందోళన పరిస్థితి నెలకొంది. భవిష్యత్తు తరానికి మంచి జరుగుతుందో లేదో అనే భయం ప్రజల మదిలో పెరిగిందన్నారు. కుంభమేళా సందర్భంలో కూడా కుల వివక్ష చూపించారని మండిపడ్డారు. హిందూ రాష్ట్రంలో పేద గుడిసెలో నివసించే ప్రజలను చెత్త వేసేదగ్గర, డంపింగ్ యార్డ్ వద్ద ఉంచుతారు. ఈ సమయములో వారు హిందువులా కాకుండా మానవత్వాన్ని కోల్పోతారని ఆమె అన్నారు. పేద ప్రజల పక్షాన నిలబడినప్పుడు, కేంద్రం వారిని ఈడీ కేసులతో వేధించడంతో పాటు విచారణలు పెట్టి హరితమైన పరిస్థితులను తయారు చేస్తుందని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో కులగణన , ఎస్సీ వర్గీకరణలాగా రాహుల్ గాంధీ దేశమంతటా ఇదే విధానం కోరుకుంటు-న్నారని ఆమె తెలిపారు. ఈ దేశంలో సమానత్వాన్ని, సామాజిక న్యాయం అందించాలంటే కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని ఆమె అన్నారు. నేషనల్ హెరల్డ్, ఒక నాన్ ప్రాఫిట్ సంస్థగా, అవినీతి లావాదేవీలు జరపలేదని చెప్పడం వాస్తవమేనని, కానీ ఈడీ మాత్రం మనీలాండరింగ్ కేసులు ఎక్కించేసిందని ఆమె మండిపడ్డారు. ఇటు-వంటి పరిస్థితులు గతంలో కూడా ఉండే, అప్పట్లో ఇందిరా గాంధీ పోరాటం చేశారు. ఇప్పుడు మన వంతు అని ఆమె వ్యాఖ్యానించారు. ట్రంప్ నిర్ణయాలపై మోడీ ఎందుకు మౌనంగా ఉంటు-న్నారు? ఆయన ట్రంప్ స్నేహితుడే కదా. అయితే, ట్రంప్ నిర్ణయాలతో దేశానికి నష్టం జరుగుతుంటే మోడీ ఎందుకు మాట్లాడకుండానే ఉంటారు? అని ఆమె ప్రశ్నించారు. ధనికుడు అయినా, పేదుడు అయినా, వారి ఓటు- విలువ ఒక్కటే అని, సామాజిక న్యాయం అందరికీ సమానంగా అందాలంటే, కొత్త నినాదంతో ముందుకు సాగాలన్నారు అదే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఆమె తెలిపారు. రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే మా పోరాటమని ఆమె ఉద్ఘాటించారు.

# పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు



**వెల్దండ ఏప్రిల్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
వెల్దండ మండల పరిధిలోని తిమ్మన్గోనిపల్లి బుడో నింపల్లి గ్రామంలోని పశు వులకు గాలి కుంటు వ్యాధి రోగ నివారణ టి కాలు చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో రైతులు పశు వైద్య సిబ్బంది నరేష్ రెడ్డి నరసింహ ఫణిందర్ రెడ్డి శ్రీను తిరుపతయ్య గోపాల మిత్ర లు బాలు మొగులయ్య సాయిబాబా విజయేందర్ రైతులు ప్రశాంత్ రెడ్డి జంగారెడ్డి శేఖర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

# మల్లేశ్వరి ఆత్మహత్యకు కారణమైన కుక్కల జానారెడ్డిని శిక్షించాలి



**కల్వకుర్తి ఏప్రిల్ 17 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
కల్వకుర్తి దళిత మహిళ మల్లేశ్వరి ఆత్మహత్యకు కారణమైన నిందితుడు కుక్కల జానారెడ్డిని వెంటనే శిక్షించాలని డిమాండ్ చేస్తూ కల్వకుర్తిలో పట్టణంలో అంబేద్కర్ చౌరస్తా దగ్గర ధర్నా చేసి ఆర్డీవో కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో స్వేరోస్ జిల్లా సీనియర్ నాయకులు దుబ్బ నాగేష్ భీమయ్య స్వేరోస్ కల్వకుర్తి డివిజనల్ అధ్యక్షులు వట్టపు కిషోర్ ఎమ్మార్పీఎస్.రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కిరణ్ కల్వకుర్తి మండల ఎమ్మార్పీఎస్ నాయకులు విష్ణు ఊరుకొండ మాజీ సర్పంచ్ రాజు తిమ్మాయిపల్లి శివ తదితరులు పాల్గొన్నారు

# జై బాపు జై భీమ్ సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర పాల్గొన్న మోతిలాల్ నాయక్




**వెల్దండ ఏప్రిల్ 17 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
వెల్దండ మండల పరిధిలోని చల్లపల్లి బొల్లంపల్లి గ్రామాల్లో ఏఐసీసీ పిలుపుమేరకు వెల్దండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోతిలాల్ నాయక్ జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు రాహుల్ గాంధీ మల్లికార్జున కార్గే ఆదేశానుసారము దేశములో బిజెపి పార్టీ ఆలంబిస్తున్న మరియు గాడ్సే విధానాలను ముందుకు తీసుకెళ్తూ దేశ పురోగతికి ఆటంకం కలిగిస్తూ ప్రజల్లో మత విద్వేషాలను రెచ్చగొడుతూ దేశాన్ని పాలిస్తున్న బిజెపి పార్టీకి తగిన సమయంలో తగిన విధంగా బుద్ధి చెబుతామని గ్రామాల్లో గడపగడపకు తిరిగి బిజెపి చేస్తున్న అరాచకాలను ప్రజలకు వివరిస్తామని వెల్దండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోతిలాల్ నాయక్ హెచ్చరించారు ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ తాలూకా అధ్యక్షుడు పర్వత్ రెడ్డి మాజీ ఎంపీటీసీ సభ్యులు వెంకటరెడ్డి శంకరయ్య యువజన కాంగ్రెస్ మాజీ కార్యదర్శి తక్కెళ్ళపల్లి శేఖర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షులు శంకర్ నాయక్ నాగర్ కర్నూల్ జిల్లా సేవాదళ్ ఉపాధ్యక్షులు కొయ్యల పుల్లయ్య యువజన కాంగ్రెస్ నాయకులు చంద్రశేఖర్ ప్రసాద్ మహిళా కాంగ్రెస్ నాయకురాలు రాణి కాంగ్రెస్ పార్టీ నాయకులు బ్రహ్మాచారి వినోద్ శేఖర్ రెడ్డి రామాంజనేయులు వెంకటరావు తదితరులు పాల్గొన్నారు

# 59 మంది సీనియర్ సివిల్ జడ్జీల బదిలీలు



**హైదరాబాద్, ఏప్రిల్ 17 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రాష్ట్రవ్యాప్తంగా 59 మంది జూనియర్ సివిల్ జడ్జీలను బదిలీ చేస్తూ హైకోర్టు గురువారం ఉత్తర్వులు జారీచేసింది. ఈ నెల 24లోగా ప్రస్తుతం నిర్వహిస్తున్న విధులను సంబంధిత అధికారులకు అప్పగించి బదిలీ అయిన ప్రదేశంలో బాధ్యతలు చేపట్టాలని రిజిస్ట్రార్ (విజిలెన్స్) ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.ఇప్పటికే వాదనలు పూర్తయి రిజర్వ్ చేసిన కేసుల్లో తీర్పు వెలువరించవచ్చని తెలిపారు.